భక్తిశ్రద్ధలతో తొలిఏకాదశి వేడుకలు

చిక్కడపల్లి, జూలై 17 : తొలి ఏకాదశి సందర్భంగా చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తొలి ఏకాదశి పండుగకు విశిష్టిత ఉందన్నారు. అదే విధంగా చిక్కడపల్లి ఏసీపీ రమేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ సీతయ్య తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపక వంశీయుడి కుమారుడు శ్రీనాథ్ గౌడ్, కార్యనిర్వాహణాధికారి రామాంజనేయులు కార్యక్రమాలు పర్యవేక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ పాల్గొన్నారు.

మెహిదీపట్నం : కార్వాన్,నాంపల్లి నియోజకవర్గాలలో బుధవారం తొలిఏకాదశిని పురస్కరించుకుని ఆలయాల్లో భక్తులు భక్తి, శ్రద్ధలతో పూజలు చేశారు. నాంపల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్‌నగర్ దాయాబాగ్‌లోని హనుమాన్ బాలాజీ ఆలయం, గుడిమల్కాపూర్ శివాలయం, మెహిదీపట్నంలోని కనకదుర్గ ఆలయం, విజయ్‌నగర్ కాలనీలోని గణపతి ఆలయం, కార్వాన్ నియోజకవర్గంలోని లంగర్‌హౌస్ సంగం రామాలయంలో భక్తులు పూజలు చేశారు. సంగం రామాలయంలో మఠాధిపతి రాహుల్‌దాస్ బాబా భక్తులకు అర్చనలు చేశారు.


చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

మెహిదీపట్నంలోని ఆలయంలో..

చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో..

గౌలిగూడలోని జంగల్ విఠోబా ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు దంపతులు
– అబిడ్స్

గౌలిగూడలోని జంగల్ విఠోబా ఆలయంలో పూజలు నిర్వహించారు. వి కిషన్ యాదవ్, జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్, బేగంబజార్ కార్పొరేటర్ జి.శంకర్ యాదవ్, వి.పాండు యాదవ్, రఘునందన్ యాదవ్, వెంకటరమణ, సురేశ్ టోల్డి పూజలు చేశారు. - అబిడ్స్

ఆషాఢ మాస తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా బుధవారం గోల్నాక మాజీ కార్పొరేటర్, అంబర్‌పేట ఎమ్మెల్యే సతీమణి కాలేరు పద్మ వెంకటేశ్ శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కాలేరు రాజు, కాలేరు స్వాతి పాల్గొన్నారు.

- కాచిగూడ

నేడు గోల్కొండలో నాలుగో బోనం

గోల్కొండ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో ఆషాఢ బోనాల్లో భాగంగా గురువారం నాలుగో బోనం పూజ జరుగనున్నది. నగరం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశామని బోనాల ఉత్సవక మిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్ తెలిపారు.

- మెహిదీపట్నం

వైష్ణవి గోస్వామికి కాంస్య పతకాలు

అంబర్‌పేట, జూలై 17 : బెంగళూరులో 15 నుంచి 17 వరకు జరిగిన 13వ జూనియర్ అండ్ సబ్ జూనియర్ నేషనల్ పారా అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో అంబర్‌పేటకు చెందిన వైష్ణవి గోస్వామి ప్రతిభ కనబరిచి కాంస్య పతకాలను సాధించింది. 100 మీటర్ల పరుగు పందెంలో ఒకటి.. డిస్కస్ త్రో లో మరొకటి సాధించింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆమెను అభినందించారు. దివ్యాంగుల క్రికెట్ కోచ్‌గా వ్యవహరిస్తున్న తండ్రి చందు ఆనందం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి.. సంక్షేమ పాలన అందించడం ఖాయం

అబిడ్స్, జూలై 17 : బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేందుకు గాను పాటు పడి ప్రజల మద్దతు కూడగడుతున్నామని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటీ శాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును ఆనంద్‌కుమార్ గౌడ్, వాసుదేవరావు మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ కార్యకలాపాలపై చర్చించారు. గోషామహల్ నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా ఎవరినీ నియమించలేదని, త్వరలో ఇన్‌చార్జ్‌లను ప్రకటిస్తామని పేర్కొన్నారని ఆనంద్‌కుమార్ గౌడ్ తెలిపారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రజలలో పార్టీకి మరింత ఆదరణ లభించేలా పాటు పడుతున్నానని తెలిపారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చి సంక్షేమ పాలన అందించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి

బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి, అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి బుధవారం మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావును ఆయన ఇంట్లో కలిశారు. హరీశ్‌రావు ఆహ్వానం మేరకు ఇంటికి వెళ్లారు. శాలువాతో ఆయనను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీజేపీలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు పని చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని హరీశ్‌రావు పేర్కొన్నట్లు తెలిపారు.

- అంబర్‌పేట

మత్స్యదర్శిని అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మత్స్య దర్శినిని సందర్శించారు. అక్కడ విక్రయిస్తున్న చేపలను పరిశీలించారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మత్స్య దర్శిని మొత్తం తిరిగి చేపట్టాల్సిన వాటి గురించి పలు సూచనలు చేశారు.

- అబిడ్స్

బాధ్యతలు స్వీకరణ

ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాజ్యసభ సభ్యులు మందడి అనిల్‌కుమార్ యాదవ్, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్, చేవెళ్ల మాజీ ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి, టెమీస్ అధ్యక్షుడు ఎండి ఫహీం ఖురేషి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, యుఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, గడ్డం శేఖర్‌యాదవ్ పాల్గొని అభినందనలు తెలిపారు.

- అబిడ్స్

హ్యాండ్‌క్రాఫ్ట్స్ డెవలమెంట్ కార్పొరేషన్ క్షేత్రస్థాయిలో కళా నైపుణ్యం వారి వృత్తులకు ప్రోత్సహిస్తూ వారికి మార్కెటింగ్ సౌకర్యానికి వేదికగా ఈ సంస్థ పనిచేస్తుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో హస్తకళా భవన్ హ్యాండ్ క్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా సత్యనారాయణ గౌడ్ బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మంత్రి పొన్నం ప్రభాకర్, లేపాక్షి ఎండీ శైలజారామయ్యార్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు సత్యనారాయణ గౌడ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. - చిక్కడపల్లి

మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి

ప్రభుత్వ దవాఖానలో వైద్య చికిత్స పొందుతున్న రోగులు, రోగి సహాయ కులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని సుల్తాన్‌బజార్ ప్రసూతి దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం దవాఖాన ఆవరణలో దాతలు విరాళంగా ఇచ్చిన బెంచీలను ఆమె పరిశీలించారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. గర్భిణులు, సహాయకులు కూర్చునే విధంగా నూతన షెడ్డు, కూర్చునేందుకు వీలుగా కుర్చీలను ఏర్పాటు చేశామన్నారు. ని లేబర్ వార్డు వద్ద రోగి సహాయకులు కూర్చోవడానికి ఇబ్బందులు పడుతుంటంతో దాతల సహకారంతో ప్రత్యేక బెంచీలు ఏర్పాటు చేశారు.

- సుల్తాన్ బజార్

సన్మానం..

సిటీ సివిల్‌కోర్టు ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడర్‌గా నియమితులైన న్యాయవాది వెంకటరణ యాదవ్‌ను మంగళవారం గాంధీనగర్‌లో సన్మానించారు. మారిశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పాశం అనిల్‌కుమార్, గుండు జగదీశ్‌బాబు, బాబ్జీ, సురేశ్ కుమార్, బాబు రావు, రాజేందర్ రెడ్డి, భీమన్న, మధు పాల్గొన్నారు.

- చిక్కడపల్లి

స్వచ్ఛంద సంస్థ ప్రారంభం

పేద వారికి సహాయ సహకారాలు అందించేందుకు కార్వాన్‌లోని కుల్సుంపురా ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు (1995-96) నడుం బిగించారు. పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా ఒక్కచోటికి చేరిన మిత్రులు స్నేహ హస్తం (హెల్పింగ్ హ్యాండ్స్) పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేశారు. ప్రతి నిధులు డోర్నాల ప్రసాద్, శ్యాం లింగం, యాదగిరి పాఠశాల ఉపాధ్యాయుల చేతుల మీదుగా సంస్థను ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో దావత్ నర్సింగ్, నారని శ్రీకాంత్, కుమార్, నితీశ్, ఉదయ్ సాగర్, శ్రీనివాస్, ప్రవీణ్, రాజ్ రెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

- కార్వాన్

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 17: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్, ఎంబీఏ ఈవినింగ్, ఎంబీఏ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

రీవాల్యూయేషన్‌కు దరఖాస్తుల స్వీకరణ

ఓయూ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ మొదటి, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామన్నారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తర్వాత సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, 23లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుంతో 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి 30లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ చూసుకోవచ్చని పేర్కొన్నారు.

కేంద్రంపై పోరాటం చేస్తాం

కాచిగూడ : బీసీల హక్కుల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఐక్యంగా పోరాడినప్పుడే విజయం సాధిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పిలుపునిచ్చారు. బుధవారం కాచిగూడలో విలేకరులతో మాట్లాడుతూ.. కులగణన చేయకపోతే బీసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఏడు రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మాణం చేశాయని, ప్రధాని బీసీగా ఉండి బీసీలకే అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి చేపడుతామన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

బీసీల వాటా ఇవ్వకపోతే తిరుగుబాటు

రవీంద్రభారతి, జూలై 17 : బీసీల వాట బీసీలకు ఇవ్వకపోతే దేశంలో తిరుగుబాటు తప్పదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు (ఎం.పి.)ఆర్.కృష్ణయ్య అన్నారు. చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలి ఏకాదశిని పురస్కరించుకొని తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఆర్.కృష్ణయ్య బృందం. దర్శనం అనంతరం మీడియాతో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. రాజ్యాంగం పీఠికలో సెక్యూలర్ – సామ్యవాదమని పేర్కొన్న ఇప్పటికి వ్యత్యాసాలు తగ్గడంలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కులగణన చేపట్టే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు భరత్‌కుమార్, రాష్ట్ర కన్వీనర్ లాల్‌కృష్ణ, భూపేష్‌సాగర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

'గురువందన' నృత్యాంజలి

శ్రీ మయూరి నృత్యాలయ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గురుపూజోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో 'గురువందన' నృత్యాంజలి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, వనపర్తి అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ విచ్చేశారు. సంస్థ నిర్వాహకుడు ఆర్.ఎస్.ఎస్. రాజ్‌కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నస్రీన్‌ఖాన్, లంక లక్ష్మీనారాయణ,రాజనాల శ్రీదేవి, నాట్యగురువు ఎస్.పి. భారతి పాల్గొన్నారు.

- రవీంద్రభారతి

త్యాగానికి ప్రతీక మొహర్రం

చిక్కడపల్లి : పీర్లను దర్శించుకన్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, జూలై 17 : త్యాగానికి ప్రతీక మొహర్రం అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. మొహర్రం సందర్భంగా మంగళవారం బోలక్‌పూర్‌లోని అఖిలేషా దర్గాలో ఏర్పాటు చేసిన పీర్లను ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ దర్శించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పీర్ల పండుగ హిందూ, ముస్లిం ఐక్యతను గుర్తు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రహీం, మసి, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్.ఎస్.యాదగిరి, ముస్లిం సోదరులు పాల్గొన్నారు

అంబర్‌పేట : కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట డివిజన్లలోని అషూర్‌ఖానల్లో నెలకొల్పిన పీర్లను ప్రజలు దర్శించుకొని మొక్కులు సమర్పించుకున్నారు. ఊదు, బెల్లంతో పాత్యాల్ ఇచ్చారు. దట్టీలు సమర్పించారు. సాయంత్రం పీర్ల ఊరేగింపును నిర్వహించారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ అంబేద్కర్‌నగర్‌లోని కమలుద్దీన్ అషూర్‌ఖానలో వద్ద పీర్లకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోటం అనిల్‌కుమార్ బుధవారం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో అషూర్‌ఖాన కమిటీ సభ్యులు ఖాసీం, కరీం, మౌలా, పాషా, సల్మాన్, చోటే మియా, కమల్ పాల్గొన్నారు.

పీర్లను దర్శించుకున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి అనిల్‌కుమార్

అడుగడుగునా భక్తి పారవశ్యం..

చార్మినార్,జూలై17 : షియా వర్గీయులు అత్యంత భక్తిభావంతో నిర్వహించే మాతం సామూహిక ఊరేగింపు ఘనంగా కొనసాగింది. బుధవారం వేలాదిమంది షియా ముస్లింలు తమకోసం ప్రాణత్యాగాలు చేసిన ఇమామ్ హసన్ హుస్సేన్ కుటుంబ సభ్యులను స్మరించుకుంటూ ర్యాలీలో పాల్గొన్నారు.

దట్టీలు సమర్పణ ..

అలంల ఊరేగింపు కొనసాగిన దారి వెంట పలు పార్టీలకు చెందిన నేతలు అలంలకు దట్టీలు అందించారు. అలిజా, కోట్ల, చార్మినార్, మిరాలమండి, దారులుషిఫా ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన వేదికలపై నుంచి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి, నగర సీపీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు అలంలకు దట్టీలు సమర్పించారు.

చార్మినార్ వద్ద..

రైల్లో దొంగతనం

కాచిగూడ,జూలై 17: రైల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికుడి బ్యాగులోంచి గుర్తుతెలియని వ్యక్తులు బంగారు ఆభరణాలు తస్కరించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్‌నకు చెందిన సంతోష్‌కుమార్ బెంగళూర్ రైల్లో కాచిగూడకు వచ్చి, బ్యాగులను చూసుకునే సరికి అందులో ఉన్న 2 తులాల బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను గుర్తుతెలియని వ్యక్తులు తీసుకొని పారిపోయారు. బుధవారం సంతోష్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపారు.

రేణుకా ఎల్లమ్మ కల్యాణం

గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ చాదర్‌ఘాట్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి కల్యాణానికి ముఖ్యఅతిథిగా హాజరై, పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

- కాచిగూడ

విఠలేశ్వరుడి రథోత్సవం

అబిడ్స్, జూలై 17 : గౌలిగూడ సుల్తాన్‌షాహిలో శ్రీ విఠలేశ్వర స్వామి రథోత్సవ ఊరేగింపు కనుల పండుగగా సాగింది. గౌలిగూడలో ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవ ఊరేగింపు పరిసర ప్రాంతాలలో నిర్వహించారు. పోలీసులు భారీ పోలీసు బలగాలను మోహరించి బందోబస్తును చేపట్టారు. ఆలయ కమిటీ అధ్యక్షులు వి.కిషన్ యాదవ్ అతిథులను సత్కరించారు. రాజ్యసభ సభ్యులు మందడి అంజన్‌కుమార్ యాదవ్, గోషామహల్ ఎమ్మెల్యే టి రాజాసింగ్, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, బేగంబజార్ కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్, జాంబాగ్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, ఆర్ నరేందర్ పూజలు చేపట్టారు.